



## మీ అందానికి మంచిదారి



మీ జీవిత విజయాలకు అందం అవసరం. ఎండవేడికి యింకా యితరకారణాలవల్ల ముఖం క్రమేపీ నల్లబడి, ముదిరూపువస్తుంది గ్లోరియా అనే ద్రవముయొక్క అద్భుత సౌందర్య పోషకశక్తి మీ ముఖంలోని అసహ్యమయిన ముదిరూపును పోగొట్టి ఆకర్షణీయమయిన లేతదనాన్ని తెస్తుంది. మీ అందం దినాదినాభివృద్ధి అవడానికి నెలకు అరమంగ కొన్నిసార్లు అయినా గ్లోరియా అనే సౌందర్య పోషక ద్రవాన్ని వాడండి ముఖంమీద మొటిమలను వాటి మచ్చలను, ముడతలను, నమ్మకంగా పోగొట్టి ముఖాన్ని తెలుపుచేసి, కాంతిని, అందాన్ని తెచ్చును. మొదటి పూతతోనే మీకు ఆశ్చర్యాన్ని కలిగించే అందాన్ని యిస్తుంది. ఒకసారి వాడి చూస్తే మీరెప్పుడూ విడువరు అన్నిషాపులలో దొరకును

జనితా ప్రొడక్ట్సు - ఏలూరు. (ఆంధ్ర)





# భగ్నప్రేమికుడు

"అవును చిట్టెమ్మా! నేను నిన్ను గాఢంగా ప్రేమిస్తున్నా!"

"నిజంగానా గిరీ!" అంది చిట్టెమ్మ సిగ్గుతో తలవాల్చేస్తూ!

"ఏం?" అన్నాడు గిరి నీరసంగా.

"నేను చాలా అదృష్టవంతురాల్ని!"

"అంటే .. నువ్వు .. నన్ను ప్రేమిస్తున్నావా?" నీళ్ళు కారిపోతూ అడిగాడు

"అవును గిరీ! ఎప్పటినుంచో!"

"మరి మరి నాతో ఎప్పుడూ అనలేదేం?

"నువ్వెప్పుడూ ఈ ప్రసక్తే తేలేదు. అయినా నేనేం చెప్పను?"

"అరె! కథ అడ్డం తిరిగిందే!" అనుకొన్నాడు గిరి.

"ప్రపంచంలో నాకిక కావల్సిందేమీ లేదు."

"లాభంలేదు చిట్టెమ్మా! నీకు పెళ్ళి స్థిరమైపోయింది!" అన్నాడు గిరి

"పరవాలేదు గిరీ! నాన్నకి నేనంటే యిష్టం! నామాట తీసివెయ్యరు "నేను గిరినే చేసుకొంటానూ ఆ మూచ్చిమొహం గాడిని చేసుకోనూ!" అని చెపుతా!" అంటూ లేచి పరుగెత్తుకొంటూ వెళ్ళిపోయింది

"ఆ! చిట్టెమ్మా! వద్దు! వద్దు!" అని గిరి అరుస్తున్న అరుపులు గాలిలో కలిసిపోయినై

"అరె! మరి మరి ఈ .. నేను భగ్న ప్రేమికుడెలా అవటం?"

అనుకొని వెంటనే గురువు దగ్గరికి పరిగెత్తాడు

షికారు కెళ్ళటానికని షర్టు తొడుక్కుంటున్నాడు గురువు

"గురో! కొంప మునిగింది!" అన్నాడు గిరి.

"ఏమయింది?" అన్నాడు గురువు

"చిట్టెమ్మ అంది! తను కూడ నన్ను ఎప్పటి నుంచో ప్రేమిస్తోందట నేను ప్రేమిస్తున్నానో లేదో అని పూరుకొందట వాళ్ళ నాన్నగారితో చెప్పి యిప్పుడే మా పెళ్ళికి ఏర్పాట్లు చేయిస్తానని వెళ్ళింది ఇప్పుడెలా?"

ఎలా గేమిటోయ్! హాయిగా పెళ్ళి చేసుకోక!"

"మరి భగ్నప్రే "

"ఛ! ఛ! వెధవ భగ్న ప్రేమికుడు! అదిగో చూడు! ఆ పిచ్చివాడు ఒకప్పుడు మంచివాడే! భగ్నప్రేమికుడైన తర్వాత పిచ్చెక్కిపోయింది అప్పట్నుంచి వీధులెమ్మట తిరుగుతుంటాడు.!"

"నిజంగానా!"

"నిజమే మరి!"

"ఈ సంగతి అప్పుడు చెప్పలేదేం?"

"నువ్వడగలేదుగా!"

ఆ తరువాత కొన్ని రోజులకి శేషగిరికీ, చిట్టెమ్మకీ బ్రహ్మాండంగా వివాహం జరిగిపోయింది. ★